## Model questions on Mudigonda Chalukyulu

## ముదిగొండ చాళుక్యులు (క్రీ. శ. 960 – క్రీ. శ .1125 )

Prepared by : Praturi Potayya Sarma

1 )10వ శతాబ్ది ప్రారంభం లో వరంగల్ , ఖమ్మం ప్రాంతాలలో గల ఏ ప్రాంతాలను ముదిగొండ చాళుక్యులు పాలించారు ?

ఎ) ముదిగొండ , కొరవి ప్రాంతాలను

2) ముదిగొండ వంశస్థుల చరిత్ర గురించి వేటి వల్ల తెలుస్తుంది ?

ఎ )కుసుమాయుధ IV యొక్క దానం శాసనాల వల్ల ,

బి )కూకునూరు (క్రివ్వక దానం) తామ్రపత్రాలు ,

సి )కుసుమాదిత్య నట్టరమేశ్వరాల లేఖా ప్రమాణాల వల్ల

డి ) పైవన్ని

జవాబు : డి

4 ) దేన్ని రాజధానిగా చేసుకుని పరిపాలించటం వల్ల వీరికి ముదిగొండ చాళుక్యులని పేరు వచ్చింది ?

ఎ ) ముడి గొండూరు ను

4)ముదిగొండ చాళుక్య రాజ్యానికి ఏ ప్రాంతాలు సరిహద్దులుగా ఉండేవి ?

ఎ ) వేంగి , మాల్ఖేడ్ ప్రాంతాలు

5) ముదిగొండ చాళుక్య రాజులు ఏ ప్రాంతానికి రక్షణ బాధ్యతలు నిర్వహించారు ?

ఎ) వేంగి రాజ్యం ఆగ్నేయ ప్రాంతానికి రక్షణ బాధ్యతలు వీరు నిర్వహించారు

6)ముదిగొండ చాళుక్యులు ఎవరి రాజముద్రను ఆచరణ లోనికి దత్తత తీసుకున్నారు ?

ఎ ) వేంగి చాళుక్యుల రాజముద్రను

7) వేంగి చాళుక్యుల రాజముద్ర లో ఏవేవీ ఉన్నాయి ?

ఎ ) ఆ రాజముద్ర వరాహ లాంఛన , అంకుశ ,నెలవంక , శంఖం , మకర తోరణం , రెండు వింజామరాలు , ఖాళీ రాజ సింహాసనం , గొడుగుల కలయిక తో కూ డి ఉంది.

8) ఏ శాసనాలలో తెలిపినట్లుగా కొక్కిరాజ, రణమర్ధ అనే సోదరులు ఈ ప్రాంతాన్ని అనగా ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో గల ముదుగొండూరును రాజధానిగా చేసుకుని పాలించినట్లు తెలుస్తోంది ?

ఎ) మొగలి చెరువు శాసనాలలో

9)ఎవరి కాలం లో ముదిగొండ చాళుక్యులు తమ తమ రాజ్యాన్ని 'మంచి కొండ విషయ , 'కొండపల్లి ' ప్రాంతాల వరకు విస్తరించారు ?

ఎ ) రణమర్ధ

10 ) రణమర్ధ ఎవరి సోదరుడు ?

ఎ ) కొక్కి రాజు

11) ఎవరు రణమర్ధక కంఠిక అనే గౌరవ ప్రదమైన చిహ్నం గా కంఠాభరణా న్ని ధరించి ., దానికి 'రణమర్ధ కంఠీయము' అనే పేరు పెట్టాడు ?

ఎ )రణమర్ధ (రణమర్ధక కంఠీయాన్ని , 'కులధనము' గా భావించి , తర్వాత తరాల వారు 'కుల దేవత గా భావించి పూజించారు).

12)ఎవరి అభ్యర్ధన మేరకు 'కీపర్రు' అనే గ్రామాన్ని దానం చేశారు ?

ఎ )కుసుమా యుధ అభ్యర్ధమేరకు, చాళుక్య భీమ I ఇచ్చాడు

13) ముదిగొండ చాళుక్యులలో ఎవరికి రాజ్యశ్రీ అనే బిరుదు ఉంది ?

ఎ )విజయాదిత్య గొణగ సోదరుడైన 'నిరవాద్య' కు

14) ముదిగొండ చాళుక్యులలో ఎవరికి 'వినిత జనాశ్రయ' అనే బిరుదు ఉంది ?

ఎ ) కుసుమాయుధ II

15) కుసుమాయుధ II కాలం లో పరిపాలన రాజ్యం ఎక్కడెక్కడివరకు వ్యాపించి ఉంది ?

ఎ ) మంచి కొండ , కొరవి , కొండపల్లి వరకు వ్యాపించింది

16)కుసుమాయుధ II కి ఏది నిరావాద్య నుండి అనువంశికంగా వచ్చింది ?

ఎ ) కొరవి

17) కుసుమాయుధ III కి ఎంత మంది కుమారులు ?

ఎ ) నలుగురు వారు : 1)గొణగ 2)నిజ్జయరాజ 3)మల్లప 4)లోభచాలక

18) ఎవరి కాలం లో 'కొరవి ' నుండి 'గుండ్యన' వరకు గల కాకతీయ కుటుంబానికి చెందిన ప్రాంతాలు ముదిగొండ చాళుక్యులు పోగొట్టుకున్నారు ?

ఎ) బేతరాజు I ( క్రీ.శ 1075 – క్రీ. శ. 1100 )

19) బేతరాజు I ( క్రీ.శ 1075 – క్రీ. శ. 1100 ) ను బలవంతం గా ఎక్కడికి పంపించారు ?

ఎ ) 'బొత్తు' అనే గోదావరి పరీవాహక ప్రాంతానికి పంపారు

20) ఎందువల్ల కొరవి రాజ్య 'బొత్తు నాయకులు ' గా ముదిగొండ చాళుక్యులు పేరు పొందారు ?

ఎ ) బేతరాజుని బలవంతం గా 'బొత్తు' అనే గోదావరి పరీవాహక ప్రాంతానికి పంపారు . అయినా ఆయన 'కొరవి' ప్రాంతాన్ని ఆక్రమించే ప్రయత్నాలు చేశారు . అప్పటి నుండి కొరవి రాజ్య 'బొత్తు నాయకులు ' గా పేరు పొందారు

21) ఏ శాసనం వల్ల క్రీ.శ . 1124 లో ఎర్ర రాజు , బొట్టు బేతరాజు శత్రువులను సంహరించి 'కొరవి ' రాజ్యాన్ని అతనికి అప్పగించినట్లు పేర్కొనబడినది ?

ఎ ) విరియాల మల్ల గూడూరు శాసనం (క్రీ.శ . 1124 ) లో ఎర్ర రాజు , బొట్టు బేతరాజు శత్రువులను సంహరించి 'కొరవి ' రాజ్యాన్ని అతనికి అప్పగించినట్లు పేర్కొనబడినది

22) కుసుమయుధ V కి గల బిరుదు ఏది ?

ఎ) 'ముత్త నేగేళ్ల'

23 ) ఎవరికి ‘వినిత జనాశ్రయ ‘ అనే బిరుదు ఉంది ?

ఎ ) బొత్తు బేత

24) బొత్తు బేత కి ఇరువురు కుమారులు . వారి పేర్లు ఏవి ?

ఎ ) కుసుమాదిత్య VI మరియు నాగతిరాజ

25 ) నాగతి రాజ బిరుదు ఏది ?

ఎ) ‘వివేక నారాయణ’

26)కాకతీయ గణపతి దేవుని అధిక బల సంపన్నమైన సైన్యం చేతిలో ఓడిపోయి , తన ‘విసురు నాడు ‘ ప్రాంతాన్ని వదలి పోయిన ముదిగొండ చాళుక్య వంశం లో ఆఖరి రాజు ఎవరు ?

ఎ ) నాగతి రాజ